విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 11 ఫిబ్రవరి 2026

# ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకో...చంద్రబాబూ..!

అనంతపురం, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. చంద్రబాబు ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రోజు రాజకీయంగా ఆయన అభద్రతా భావంలో మునిగిపోయారని తెలిపారు. చంద్రబాబుపై ఆయనకే నమ్మకం లేదు. 20 నెలల్లో ఆయన ఇచ్చిన హామీలు అరకొరగా అమలు చేశారు. ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.

కల్తీ మద్యం అంటాడు. వివేకానందరెడ్డి హత్య అంటాడు. చివరకు శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని దుష్ప్రచారం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్, టీడీపీ నేతలు తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు, పంది కొవ్వు కలిసిందని ప్రచారం చేశారు. చంద్రబాబు చేసిన ఆరోపణలపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది మా పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, బీజేపీ నేత సుబ్రమణ్యం. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ సిట్ ఏర్పాటు చేసింది. ఇందులో ఇద్దరు సీబీఐ అధికారులు ఉంటే మరో ఇద్దరు ఈ రాష్ట్ర ప్రభుత్వ అధికారులే ఉన్నారు. చివరకు లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు గానీ, గొడ్డు మాంసం కొవ్వు గానీ, పంది కొవ్వు గానీ లేదని ఎన్‌డీఆర్‌పీ, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లు తేల్చినా ఇంకా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు దుష్ప్రచారాలు ఆపడం లేదు. సిట్ నివేదికలో వాస్తవాలు బయటకు రావడం చంద్రబాబుకు రుచించడం లేదు. తాను ఆరోపణలు అపద్ధమని తేలడంతో మళ్లీ దుష్ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు చెప్పిందే సుప్రీంకోర్టు, సీబీఐ నివేదికలో రావాలన్నట్లుగా ఆయన ఉంది. కోట్లాది మంది హిందువుల మనోభావాలను చంద్రబాబు దెబ్బతీశారు. శ్రీవారి లడ్డూను మహాప్రసాదంగా అందరూ తీసుకుంటారు. అలాంటి లడ్డూను తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నాడు.లడ్డూలో కెమికల్స్ కలిశాయని మరో దుష్ప్రచారానికి దిగారు. చంద్రబాబుకు ఎంతో పరిపాలన అనుభవం ఉంది. అలాంటి వ్యక్తి బాత్‌రూంలో కలిపే కెమికల్స్ శ్రీవారి లడ్డూలో కలిపారని చెప్పడానికి నోరెలా వచ్చింది?

ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకో...చంద్రబాబూ ..!

ఎన్నికల సమయంలో మహిళలకు నెల నెలా రూ.1500 ఇస్తామన్నారు.. నిరుద్యోగులకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఎవరైనా ఈ హామీల గురించి అడిగితే ఉండండయ్యా లడ్డూలో కల్తీ జరిగింది అంటూ డైవర్ట్ చేసే పరిస్థితికి వచ్చారు. చివరకు



కేబినెట్ సమావేశాల్లోనూ ఇదే చర్చలు. చంద్రబాబుకు జగన్ ఫోబియా పట్టుకుంది. చివరకు నిద్రలో కూడా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు జగన్‌ను కలవరిస్తున్నారు. చంద్రబాబు తన సొంత మామ ఎన్టీఆర్, ఆ తర్వాత హరికృష్ణపై కూడా వ్యక్తిగత ఆరోపణలు చేసి లబ్ది పొందాడు.రాజకీయాల్లో తనకు ఎవరు అడ్డువచ్చినా వారిపై లేనిపోని ఆరోపణలు చేయడం చంద్రబాబుకు అలవాటు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కూడా ఏదో ఒక మరక అంటించాలని అనుకుంటున్నాడు. తక్కువ ధరకు నెయ్యి వస్తుందా? అని అంటున్నారు. చంద్రబాబు కూడా వ్యాపారంలో ఉన్నాడు. డెయిరీలు ఉన్నాయి. చంద్రబాబు హయాంలో తక్కువ ధరకే నెయ్యి కొనుగోలు చేయలేదా?

చంద్రబాబు హయాంలో సరఫరా జరిగి రిజెక్ట్ చేసిన ట్యాంకర్ల నుంచి తీసుకున్న శాంపిళ్ల మీదే ప్రస్తుతం కేసు నడుస్తోంది. తక్కువ ధరకే నెయ్యి దొరుకుతుందా? అని చంద్రబాబు అంటున్నారు. మీ హయాంలోనే ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న కంపెనీ నుంచే రూ.320, రూ.321కి సరఫరా జరిగింది వాస్తవం కాదా? పరిపాలనలో అన్ని రకాలుగా వైఫల్యం చెందిన చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. శ్రీవారి లడ్డూ విషయంలో తనకు అనుకూలంగా రిపోర్ట్ వచ్చే వరకు విచారణ చేయాలన్నదే లక్ష్యంగా చంద్రబాబు ముందుకు వెళ్తున్నారు. అందుకే సిట్ నివేదిక వచ్చినా మళ్లీ ఏకసభ్య కమిషన్ అంటున్నాడు. 20 నెలల కాలంలో రూ.3 లక్షల కోట్లు అప్పు చేశాడు. ఎక్కడ ఖర్చు చేశారో కూడా చెప్పలేని పరిస్థితి ఉంది. చంద్రబాబు పాపం పండడం వల్లే శ్రీవారి లడ్డూ విషయంలో ఆయన చేసిన ఆరోపణలపై వాస్తవాలన్నీ బయటకు వస్తున్నాయి. ఇప్పటికైనా చందబాబు, కూటమి నేతలు క్షమాపణలు చెప్పి పరిపాలన, ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టండి

## ఆందోళనే విద్యార్థి విజయంలో ప్రధాన శత్రువు




గుంతకల్లు (అనంత ప్రభ) ప్రతినిధి అనంతపురం ఫిబ్రవరి 10

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా. హరిప్రసాద్ యాదవ్

పదవ తరగతి పరీక్షలను భయంతో కాకుండా, ప్రణాళికాబద్ధంగా ఎదుర్కొంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ అన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం గుంతకల్ పట్టణంలోని రాజేంద్రప్రసాద్ పురపాలక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన పరీక్షల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డా. హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ,

“ఆందోళనే విద్యార్థి విజయంలో ప్రధాన శత్రువు. కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే పరీక్షలు సులభంగా అనిపిస్తాయి” అన్నారు. విద్యార్థులు చదువులో పట్టుదల, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం అలవర్చుకుంటే విజయాన్ని తప్పకుండా సాధిస్తారని తెలిపారు. ప్రయత్న లోపమే ఓటమికి ప్రధాన కారణమని, నిరంతర సాధనతోనే లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. పరీక్షల వరకు కొంతకాలం టీవీలు, సినిమాలు, ఫేస్‌బుక్, వాట్సప్, క్రికెట్ వంటి వాటికి స్వస్తి పలకాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ రోజువారీ చదువు ప్రణాళిక రూపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు రాఘవ, రేవణ, సిద్ధయ్య పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. సదస్సు విద్యార్థుల్లో పరీక్షలపై ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని నిర్వాహకులు తెలిపారు

## కొనకొండ్లలో తాగునీటి కష్టాలు,రోడ్డు ఎక్కిన ప్రజలు

- సొంత నియోజకవర్గంలో త్రాగునీటి కష్టాలపై రోడ్డెక్కిన ప్రజలు
- 40 నిమిషాల పాటు స్తంభించిన ట్రాఫిక్ ఇబ్బంది పడ్డ ప్రయాణికులు
- నమ్ముకున్న ప్రజలను నడిరోడ్డున నిలబెట్టారు.




వజ్రకరూరు, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఎండాకాలం మొదటి దశలోనే తాగడానికి నీరు లేక స్థానిక ప్రజలు నానా అవస్థల పడుతూ మంగళవారం రోజున రోడ్డెక్కి ధర్నాతో రాస్తారోకో చేపట్టారు. దాంతో ఒక 40 నిమిషాల పాటు ట్రాఫిక్ అంతరాయం కలగా ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. దాంతో ఉరవకొండ గడ్డమీద జెండా ఎగిరినప్పటికీ నమ్ముకున్న ప్రజలను సైతం నడిరోడ్డున నిలబెట్టడం ఏంటని పలువురు బహిరంగంగా ఒకరికి ఒకరు చర్చించుకుంటున్నారు.ఒక ఎమ్మెల్సీ సొంత గ్రామంలోని నీటి ఎద్దడి ఏర్పడిందంటే ప్రజలు త్రాగునీటి కష్టాలు ఏ స్థాయిలో ఉన్నాయో త్రాగునీటి పరిస్థితిని ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రజలు తాగడానికి నీరు లేక ఇబ్బంది పడుతూ ఉంటే కనీసం పంచాయతీ అధికారులు కానీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గ పెద్దలు పలు సమావేశాల్లో గత ప్రభుత్వాన్ని లక్ష్యం చేసుకొని అసత్య ఆరోపణలతో కాలం వెళ్ళబుచ్చుతూ ఈ నియోజకవర్గంలో అసమర్థులు ఉన్నారని ఊదరగొడుతున్నారే తప్ప, ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గంలో సమర్థవంతమైన నాయకులు ఉన్నారని అనుకున్నప్పటికీ మరి ప్రజలకు యొక్క త్రాగునీటి కష్టాలను సమర్థవంతంగా ఎందుకు ఎదుర్కోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కూడా ఇదే పరిస్థితి దాపురించిందని ప్రజల త్రాగునీటి కష్టాలను పరిస్థితిని పట్టించుకోనే నాథుడే కరవయ్యారని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో త్రాగడానికి గుక్కెడు నీరు లేక తల్ల డిల్లి పోతున్నామని ఒక మంత్రి నియోజకవర్గం లో దాహార్తిని తీర్చుకోవడానికి ప్రజలు నానా అవస్థలు పడుతూ రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి దాపురించిందంటే కూటమి ప్రభుత్వ యొక్క వైఫల్యం, నిర్లక్ష్యం, మరి ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా కనబడుతోందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కొనకొండ్ల గ్రామ ప్రజల యొక్క త్రాగునీటి అవసరాలు తీర్చాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు.

## యాడికి పీహెచ్‌సీని పరిశీలించిన ట్రైనీ కలెక్టర్ సచిన్ రాహేల్






యాడికి, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

ట్రైనీ కలెక్టర్ సచిన్ రాహేల్ ఈఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆదేశాల మేరకు యాడికి పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైరిస్క్ గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భవతులకు అన్ని రకాల రక్త పరీక్షలు చేసి, వారి ఆరోగ్య సమస్యలను గుర్తించారు. ప్రసవం సమయంలో 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. రక్తహీనత ఉన్న గర్భవతులు ఐరన్ సుక్రోస్ ఇంజెక్షన్లు తీసుకోవాలని వైద్యులు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భవతులకు రాయల చెరువు పారిశ్రామికవేత్త రమణారెడ్డి ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జుబేదా , పీహెచ్ఎఫ్ శోభా కుమారి, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉరవకొండ సహకార సంఘానికి త్రీ మెన్ కమిటీ చైర్మన్‌గా ప్యారం కేశవానంద నియామకం



ఉరవకొండ, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ప్రభుత్వం త్రీ మెన్ కమిటీని నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీలో చైర్మన్‌గా ఉరవకొండ పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ప్యారం కేశవానందను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. కమిటీ డైరెక్టర్లుగా నిమ్మగల్లు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శివకుమార్ (పుట్టప్ప) భార్య నాగ ప్రమీల, అలాగే ఉరవకొండ పట్టణానికి చెందిన నాగేంద్రప్పలను ప్రభుత్వం నియమించింది.

రైతుల అభివృద్ధే లక్ష్యం

చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్యారం కేశవానంద మాట్లాడుతూ, సహకార సంఘాన్ని బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. రైతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతతో ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు.

మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు,తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, అలాగే పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులుకు ప్యారం కేశవానంద కృతజ్ఞతలు తెలిపారు.

శుభాకాంక్షల వెల్లువ

చైర్మన్‌గా నియమితులైన ప్యారం కేశవానందను మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు కలిసి ఘనంగా అభినందించారు. ఉరవకొండ రాజకీయ వర్గాల్లో ఈ నియామకం చర్చనీయాంశంగా మారింది.

## జాతీయ లోకదాలత్ ను జయప్రదం చేద్దాం, జిల్లా జడ్జి ఈ.భీమారావు




అనంత, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా జడ్జి కోర్టు హాల్ నందు అనంతపురం పుట్టపర్తి జిల్లాల ఎస్పీ లతోపాటు జిల్లా రెవెన్యూ అధికారి అనంతపురం ఎక్సైజ్ సూపర్డెంట్ అనంతపురం తదితర అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో .....”రాబోవు నెలలో” జరగనున్న “జాతీయ లోకదాలత్” ను జయప్రదం చేయడానికి కావలసిన సహాయ సహకారాలు ప్రణాళికలు గురించి చర్చ సమావేశంలో పాల్గొన్న అధికారులను కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఉభయ జిల్లాల ఎస్పీలు వారి వారి శాఖల తరపున ఉన్నటువంటి సమస్యలను చర్చిస్తూ వాటి పరిష్కారాలను సూచించవలసిందిగా కోరడం జరిగింది. అలాగే జిల్లా జడ్జి అధికారులకు తగిన సూచనలు ఇస్తూ న్యాయశాఖ వాళ్లకు కూడా సూచనలు ఇవ్వడం జరిగింది. రెవిన్యూ శాఖ నుంచి పాల్గొన్నటువంటి జిల్లా రెవిన్యూ అధికారి అనంతపురం వారికి అన్ని శాఖల సమన్వయం కోరుతూ ప్రభుత్వం పార్టీగా ఉన్నటువంటి కేసుల్లో పరిష్కారాల కోసం ప్రయత్నించవలసిందిగా కోరడం జరిగింది. ఎక్సైజ్ కేసుల్లో పరిష్కరించదగిన కేసులను నిర్ధారించి వాటి పరిష్కారం కోసం కృషి చేయవలసిందిగా జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ను కోరడం జరిగింది. అలాగే అన్ని శాఖల సమన్వయం కోరుతూ జిల్లా జడ్జి మొదటి అదనపు జిల్లా జడ్జి సి.సత్యవాణి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అనంతపురం కార్యదర్శి ఎన్.రాజశేఖర్ ఈ సమావేశానికి పాల్గొన్న అధికారుల్లో సమన్వయ పరుస్తూ వారి యొక్క సహాయ సహకారాలని కోరుతూ జిల్లాలో అన్ని వర్గాల వారు ఈ లోకదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది

## చొప్ప దగ్ధము, రైతుకు నష్టము



యాడికి, ఫిబ్రవరి 10(అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లెలో సోమవారం ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు చొప్ప ట్రాక్టర్‌కు తగిలి మంటలు చెలరేగాయి. ట్రాక్టర్ డ్రైవర్ అప్రమత్తతో పెను ప్రమాదం తృటిలో తప్పింది. స్థానికులు వెంటనే స్పందించి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో ట్రాక్టర్‌పై ఉన్న చొప్ప పూర్తిగా దగ్ధమైంది. తిప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రైతు వెంకట నారాయణకు దాదాపు రూ.50,000 వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం

## సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయండి



అనంతపురం, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

అనంతపురం అర్బన్ నియోజకవర్గం క్లస్టర్ 3 పరిధిలో 16వ డివిజన్ నాయకులు సుకేశ్ కమిటీలను అనంత వెంకటరమి రెడ్డి కి అందజేశారు

అనంత వెంకటరామిరెడ్డి గారు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ రాజకీయంగా చైతన్య పరచాలని ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు చింత సోమశేఖర్ రెడ్డి మూడవ క్లస్టర్ పరిశీలకులు పాలమూరు శ్రీనివాస్ రెడ్డి ఇంచార్జ్ కాగజ్ ఘర్ రిజ్వాన్ , బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి,గోగుల రాధా క్రిష్ణ జాన్ విజయ్ కుమార్ . జిలాన్ ,మహబూబ్ బాషా, షామీర్ షా ,ఆజాం ,పార్వతి, మాసూద్, పల్లవి, ఉమేష్, ఇస్మాయిల్ ,

## పట్టుదల నిరంతర కృషి విజయానికి చేరేదారులు




ఉరవకొండ, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పదవ తరగతి విద్యార్థులకునిర్వహించిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ పట్టుదల, ఏకాగ్రత తోనే అనుకున్న లక్ష్యాని చేరుకోగలమని అన్నారు. విద్యతోనే భవిష్యత్ కు పునాది ఏర్పడుతుందన్నారు ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే పట్టుదల, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం అవసరం అన్నారు. అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వేణుగోపాల్ పాల్గొన్నారు

## గుమ్మేపల్లిలో నూతన పైప్ లైన్ పనులను పరిశీలించిన అధికారులు



శింగనమల, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పైపు లైన్ పనులను ఆర్ డబ్ల్యు ఎస్ - జెఇ రవీంద్రనాథ్ రెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు శిశీగనమల గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం జరుగుతున్న పనులను వారు పరిశీలిస్తూ సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా తీరుస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కేశవ తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆభరణాల లెక్కింపు

యాడికి, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ శ్రీ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారి ఆభరణాల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. లెక్కింపు ప్రకారం ఆలయంలో బంగారు ఆభరణాలు 600 గ్రాములు, వెండి ఆభరణాలు 18 కేజీలు 600 గ్రాములు ఉన్నట్లు వెల్లడైంది. స్వామివారి ఆస్తుల పరిరక్షణ, పారదర్శక నిర్వహణలో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ ఆస్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు

## యాడికి మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి



యాడికి, ఫిబ్రవరి 10 ( అనంత ప్రభ)

యాడికి మండలములోని మేజర్ పంచాయతీలో తగినన్ని చెత్త రిక్షాలు లేకపోవడంతో పలు వీధుల్లో చెత్త తరలింపులో పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారులతో మాట్లాడి మండలానికి 17 చెత్త రిక్షాలు మంజూరు చేయించారు. ఇందులో 10 రిక్షాలను యాడికి పంచాయతీకి, మిగిలిన వాటిని ఆయా గ్రామ పంచాయతీలకు తరలించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి తాడిపత్రి నియోజకవర్గంలో యాడికి మండలాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండు అనురాధ, ఈఓఆర్డీ శశికళ, యాడికి పంచాయతీ అధికారి అరుణ్ కుమార్, రహంతుల్లా, హాజీపిరా, వంకం నాగరాజు, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం



యాడికి, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల గౌరవ అధ్యక్షుడు మాయకుంట్ల మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. కార్మికులకు భద్రత, వేతన హక్కులు, ఉద్యోగ భద్రతలను హరించే విధంగా ఈ చట్టాలు రూపొందించబడ్డాయని పేర్కొన్నారు. మండల కార్యదర్శి మహాలక్ష్మి మాట్లాడుతూ కార్మికుల ఐక్యతతోనే ఈ అన్యాయ చట్టాలను తిప్పికొట్టగలమని అన్నారు. ప్రతి కార్మికుడు, ఉద్యోగి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు సమ్మెలో భాగస్వాములై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12న జరిగనున్న దేశ వ్యాప్త సమ్మెకు యాడికి మండలం నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బషీర్ అహ్మద్, బి. శ్రీనివాసులు, బండారు రాఘవ, నబిరసూల్, అంగన్వాడీ వర్కర్స్ లక్ష్మీనారాయణమ్మ, శివకుమారి, లక్ష్మీదేవి, సరస్వతి, ఆశా వర్కర్స్ సునీత, మరియమ్మ, రాణి, మాధవి తదితరులు పాల్గొన్నారు

## ముద్దలాపురం పోతులరాజు దేవదాయ భూములు కౌలు వేలం నిర్వహణ




కూడేరు, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

కూడేరు మండలం ముద్దలాపురం గ్రామంలో ఉన్న పోతులరాజు దేవస్థానమునకు ఈ క్రింద తెలిపిన విధముగా భూములు కలవు.

| వా.ఎ. చీశీ | వఞ్వత్ |
|---|---|
| 3 - | Ac 1-78 cts |
| 6 - | 3-74 |
| 7 - | 5-18 |
| 270 - | 17-19 |

మొత్తం Ac 27-89 cts భూమి కలదు. ప్రస్తుతం ఈ భూములు బంజరుగా ఉన్నాయి. ఏప్రియల్ నెలలో భూములను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలంలో కౌలుకు ఇవ్వడం జరుగుతుంది. ఈ భూములన్నియు పంట సాగుకు పనికి వచ్చు భూములు. తద్వారా వచ్చు ఆదాయముతో దేవుని పూజలకు, అభివృద్ధికి వెచ్చించడం జరుగుతుంది. ఈ భూములలో కొంతమంది ఆక్రమించి అందులో కొట్టాలు వేయాలని చూస్తున్నారని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలయ కార్యనిర్వహణ అధికారి రమేష్ బాబు తెలియజేశారు. దేవాదాయ శాఖ,ప్రభుత్వ భూములను అనుమతి లేకుండా అక్రమంగా ఆక్రమించి భూములను నష్ట పరచిన యెడల వారిపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయించి చట్ట పరమైన చర్యలు కుంటామని హెచ్చరించడమైనది.

## ఫిబ్రవరి 12 కార్మిక--కర్షకుల సమ్మెను జయప్రదం చేయాలి
## కౌలు రైతుల హక్కుల సాధనకై ఉద్యమం -- పెద్ద ముస్తర్ వెంకటేశ్వర్లు పిలుపు



ఉరవకొండ, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించనున్న కార్మిక--కర్షకుల సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కవులు రైతుల సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ముస్తర్ వెంకటేశ్వర్లు కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కౌలు రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులందరికీ "అన్నదాత సుఖీభవ" పథకం వర్తింపజేయాలని, కౌలు రైతుల కోసం నూతన కౌలు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కౌలు రైతులకు సీసీఆర్స్ (జజ=హా) కార్డులు, పంట రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కార్మికుల విషయంలో లేబర్ చట్టాలలో చేసిన నాలుగు కోడ్లను ఎత్తివేయాలని, ప్రతి కార్మికుడికి ఎనిమిది గంటల పని దినం హక్కుగా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

సమ్మెను విజయవంతం చేయాలనే ఉద్దేశంతో చిన్న ముస్తూరు, పెద్ద ముస్తూరు, మోపిడి గ్రామాల్లో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు సుంకన్న, హరి నాగరాజుతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కౌలు రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని పెద్ద ముస్తర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు

## పి.నారాయణపురంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



కూడేరు, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామంలో సర్పంచ్ హనుమంత రెడ్డి , పంచాయతీ సెక్రటరీ, తెదేపా నాయకులతో కలిసి మంగళవారం రోజున గ్రామంలో పలు కాలనీ నందు ప్రయాణికులు రద్దీగా ఉన్నటువంటి సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు ను తొలగించి సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా మట్టిని తోలించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హనుమంతు రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ, తెదేపా నాయకులు లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకున్న పార్లమెంట్ అధికార ప్రతినిధి



ఆత్మకూరు, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపునూరు గ్రామంలో వెలిసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మాఘమాసం నాల్గవ మంగళవారం సంధర్భంగా హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్ బాబు స్వామి వారికి పాలాభిషేకం, పంచామృత అభిషేకాలు, అలంకరణ,ఆకుపూజ ,అర్చన, మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు రాహు కాలం పూజలో భాగంగా కుజదోష, కాలసర్పదోష , సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము"నిర్వహించారు. ఈ అభిషేకాలు, హోమాల యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు, ఆలయ చైర్మన్. వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు

## డా. బీఆర్ అంబేద్కర్ గురుకులంలో ప్రవేశాలకు నోటిఫికేషన్
## ఫిబ్రవరి 19న ప్రవేశ పరీక్ష



ఉరవకొండ, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

ఉరవకొండలోని డా. బీఆర్ అంబేద్కర్ గురుకులం నందు 2026--27 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ సందర్భంగా గురుకులం యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 19వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ ప్రవేశాల ద్వారా 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఇంటర్ (జూనియర్ కాలేజ్) ప్రవేశాలకు సంబంధించి కూడా నోటిఫికేషన్ జారీ చేసినట్లు సమాచారం.

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు విద్యార్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుల స్వీకరణకు ఫిబ్రవరి 19 చివరి తేదీగా నిర్ణయించినట్లు వెల్లడించారు.

విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలి

ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గురుకులం ప్రిన్సిపాల్ ఆర్.కే.ఎల్. జ్ఞానప్రసాద్ కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం గురుకుల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో
## పరీక్ష ప్రశ్నపత్రాలను విడుదల చేసిన ఎక్సైజ్ సీఐ సైదులు



ఆదోని, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

పదవ తరగతి విద్యార్థుల్లో పబ్లిక్ పరీక్షలపై ఉన్న భయం, ఆందోళనలను తొలగించి వారి ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞా వికాసం మోడల్ పరీక్షలు ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్ష ప్రశ్నపత్రాలను ఎక్సైజ్ సీఐ సైదులు గారు చేదన మీదుగా విడుదల చేశారు.

ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ...

నిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తూనే, పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలంటే భయం పోగొట్టే విధంగా ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి మోడల్ పరీక్షల వల్ల విద్యార్థుల్లోని భయం, ఆందోళనలు తగ్గి, వారి ప్రతిభను వారు స్వయంగా అంచనా వేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాయకులను అభినందించారు.

అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ...

నూతనంగా పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న పదవ తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం ముందస్తుగా ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉంటుందని, రాబోయే రోజుల్లో విద్యార్థుల కోసం మరిన్ని విద్యా కార్యక్రమాలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు, ఎస్ఎఫ్ఐపట్టణ అధ్యక్షులు సంజయ్, కార్యదర్శి శశిధర్, నాయకులు ఉదయ్, యశ్వంత్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులపై అదనపు భారం వద్దు
## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మంత్రాలయం, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

గ్యాస్ వినియోగదారుల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు డబ్బులు వసూలు చేయరాదని, వినియోగదారులకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి భారత్ గ్యాస్ మాధురి ఏజెన్సీ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం పెద్దకడుబూరు మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ మాధురి ఏజెన్సీ పనితీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీలో జరుగుతున్న హోమ్ డెలివరీ, ధరల అమలు, వినియోగదారుల ఫిర్యాదులపై వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని స్పష్టం చేశారు. హోమ్ డెలివరీ పేరుతో గానీ, ఇతర కారణాలతో గానీ వినియోగదారుల నుంచి అదనపు డబ్బులు అడిగినట్లు ఫిర్యాదులు రావద్దని హెచ్చరించారు. వినియోగదారుల సంతృప్తే లక్ష్యంగా పని చేయాలని, ప్రజల నుంచి మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చేలా సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. అదనపు వసూళ్లపై ఫిర్యాదులు అందితే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, డీఎస్‌వో రాజా రఘువీర్, తహసిల్దార్ గీతా ప్రియదర్శిని, ఎంపీడీవో ప్రభావతి తదితర అధికారులు పాల్గొన్నారు.

AP 4PG 11 - 2- 2026 WEDNESDAY qxp_Layout 1 11-02-2026 06:58 AM Page 3











# సమ్మర్‌లో ఈ కోల్డ్ కాఫీలతో బరువు తగ్గడం ఖాయం..

కాఫీ.. ఉదయాన్నే ఇది గొంతులో పడనిదే చాలా మందికి చాలా పనులు అవ్వవు. అంతలా దీనికి అడిక్ట్ అయిపోతారు. ఓ రకంగా ఇది స్ట్రెస్ బస్టర్ చాలా మందికి. దీనిని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఎప్పుడు, ఎలా, ఎంత తీసుకోవాలో అలానే చేయాలి. లేకపోతే రిజల్ట్స్ తేడా కొడతాయి. ఇప్పుడు ఈ సమ్మర్‌లో నార్మల్ కాఫీ కాకుండా, వెయిట్ తగ్గించే వెయిట్ లాస్ గురించి తెలుసుకుందాం.

కోల్డ్ కాఫీ..


ఈ కాఫీని కొద్ది మంది ఇష్టపడతారు. అయితే, సమ్మర్‌లో వేడిని తగ్గించి రిఫ్రెష్‌గా ఫీల్ అయ్యేందుకు కాఫీ లవర్స్ నార్మల్ కాఫీ బదులు దీనికి షిఫ్ట్ అవుతారు. దీనిని తాగడం వల్ల ఓ మైనస్ పాయింట్ ఏంటంటే.. ఇది క్యాలరీలను అమాంతం పెంచుతుంది. అయితే, అలా కాకుండా ఈ రుచిని ఆస్వాదిస్తూనే.. బరువు తగ్గాలంటే కొన్ని స్పెషల్ కాఫీల గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

కోల్డ్ బ్రూయింగ్..

ఈ కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్న నీటిలో 20 గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తయారు చేస్తారు. దీనిని ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే మీరు చేయాల్సిదిల్లా 1:12 నిష్పత్తితో రాత్రి నీటిలో కాఫీ గింజలను ఉంచి వాటిని మిక్సీ పట్టండి. దీనిని మీరు ఓ కేజి వరకూ చేసుకుని ఫ్రిజ్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీనిని తీసుకుని కాఫీలా చేసుకుని పాలు లేకుండా. తీపి కోసం షుగర్, బెల్లం పొడి, తేనె వేసుకోవచ్చు. అయితే లేకుండా తాగితే బెటర్. ఒక వేళ తాగలేమనుకుంటే కాస్తా తక్కువ పరిమాణంలో షుగర్ ఆల్టర్నేటివ్స్ వేసి కొద్దిగా నిమ్మరసం వేసుకుని తాగండి. దీని వల్ల బరువు తగ్గుతారు.

దాల్చిన చెక్క కాఫీ..

దాల్చిన చెక్కలో ఎన్నో గుణాలు ఉన్నాయి. అవి బరువుని ఈజీగా తగ్గిస్తాయి. కప్పు బ్లాక్ కాఫీకి ఎస్ప్రెస్సో షాట్, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. దీని వల్ల ఫ్యాట్‌ని కరిగించే కాఫీని తయారు చేసుకోవచ్చు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దాల్చిన చెక్కలోని యాంటీ ఆక్సిడెట్స్ కెఫిన్‌తో కలిసి బరువు తగ్గించడాన్ని స్పీడ్‌గా చేస్తుంది.



ఐస్డ్ కాఫీ..

మీరు ఇంట్లోనే ట్రై చేసే ఈజీ కాఫీల్లో ఇది ఒకటి. ఓ గ్లాస్ తీసుకుని అందులో కొద్దిగా ఐస్, నీరు కలపండి. దీనిలో నురుగు రావడానికి మరోగా గ్లాస్ అటు ఇటు తిప్పండి. చివరగా ఇందులో లో ఫ్యాట్ బాదం మిల్క్, ఏదైనా స్వీటనర్‌ని కొద్దిగా కలిపి ఆస్వాదించడమే.

మిల్క్ ఐస్డ్ లాటే..

ఐస్డ్ లాటే అనేది బెస్ట్ సమ్మర్ ఎస్ప్రెస్సో డ్రింక్. ఇది లో ఫ్యాట్ మిల్క్, స్ట్రాంగ్ ఎస్ప్రెస్సో కాంబినేషన్. ఇది ఐస్, లో ఫ్యాట్ మిల్క్ కాంబినేషన్. ఇందుకోసం మీకు మీరు లో ఫ్యాట్ మిల్క్‌లో కొద్దిగా ఐస్ వేసి దాని పై దానిని రెండు గ్లాసులతో అటు ఇటుగా అంటూ నురగ వచ్చేలా చేయండి. దీనిలో కొద్దిగా ఎస్ప్రెస్సో షాట్స్ వేసుకోవచ్చు. దీనిపై మీరు వెనీలా, కారమెల్, హాజల్ నట్ కూడా వేసుకుని ఆస్వాదించడమే. ఇలా ఇంట్లోనే ఈ కాఫీలను త-యారు చేసి హాట్ సమ్మర్‌ని కూల్‌గా మార్చేసుకోండి.

లెమన్ కాఫీ..

ఇప్పుడు కప్పు తాజాగా త-యారు చేసిన కాఫీకి కొద్దిగా నిమ్మరసం, దాల్చిన చెక్క పొడి కలపండి. ఈ మూడింటి కాంబినేషన్ మెటబాలిజంని ఇంప్రూవ్ చేసి ట్యాక్సిన్స్ బయటికి పంపించి బరువు తగ్గేలా చేస్తుంది.

# ఇంట్లోనే ఈ వర్కౌట్స్ చేస్తే ఈజీగా బరువు తగ్గుతారు..



వర్కౌట్ చేయడం అంటే జిమ్‌కి వెళ్ళాలి. టైమ్ స్పెండ్ చేయాలి. ఆ టైమ్‌కే వెళ్ళాలని బాధపడతారు కొంతమంది. అలా కాకుండా హాయిగా ఇంట్లోనే మీకు వీలున్న టైమ్‌లో వర్కౌట్ చేస్తే బావుంటుంది. ఫిట్‌నెస్ గోల్ రీచ్ అయినట్లే.. ఇవి చేయడం వల్ల బరువు కూడా తగ్గుతారంటే.. ఎగిరి గంతేయరు. మరి అలాంటి వర్కౌట్స్ ఏంటి? బరువు తగ్గేందుకు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం.

**బరువు తగ్గించే వర్కౌట్స్..**

కొన్ని వర్కౌట్స్ ఇంట్లోనే చేయొచ్చు. వీటి వల్ల బరువు తగ్గుతారు. అందులో స్క్వాట్స్, లంజ్, పుష, పుల్ ఇలా చాలా ఉన్నాయి. ఇందులో చాలా వరకూ కూడా ఎలాంటి ఎక్విప్‌మెంట్స్ లేకుండానే చేయొచ్చు. వీటితో బరువు తగ్గొచ్చు. వీటితో పాటు కొద్దిగా వాకింగ్. గార్డెనింగ్, పోషకాహారం తినడం వంటివి చేయడం వల్ల త్వరగా తగ్గుతారు.

**స్క్వాట్స్..**

స్క్వాట్స్ చేయడం వల్ల కాళ్ళు, తొడ భాగంలోని కొవ్వు తగ్గుతుంది. తుంటి, మోకాళ్ళను ఒకేసారి కిందకి వంచడం ద్వారా చాలా వరకూ కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇందులోనూ క్వాడ్రిస్ప్స్, హామ్ స్ట్రింగ్స్, గ్లుట్స్, అడిక్టర్స్, కోర్ అనే వేరియేషన్స్ ఉంటాయి. కిందకి బాడీని వంచి నిలబడడం వల్ల పొజిషన్ మెరుగ్గా మారి మంచి రిజల్ట్ ఉంటుంది.

**హింగ్..**

కల్ట్.ఫిట్ ఫిట్‌నెస్ ట్రైనర్ స్ఫూర్తి ప్రకారం.. ఈ వర్కౌట్ చేయడం వల్ల తొడలను ముందుకు వంచి మోకాళ్ళని గట్టిగా ఉంచుతాం. దీని వల్ల మీ గ్లూట్స్, హామ్ స్ట్రింక్, కోర్ ఇన్వాల్వ్ అవుతుంది. దీని వల్ల ఆ భాగంలోని కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అది విధంగా వంగడం వల్ల మీ నడుము నొప్పులు వంటివి కూడా తగ్గుతాయి.

**లంజెస్..**

ఇవి స్క్వాట్స్, బెండ్‌లను కలిపి చేసే వర్కౌట్. దీనిని చేయడం వల్ల కాళ్ళ కండరాలు నిమగ్నమవుతాయి. ఈ వర్కౌట్ చేయడానికి తక్కువ బలం అవసరం. దీనిని చేయడం వల్ల మెట్లు ఎక్కడ, పై భాగాల్లో నడవడం వంటి పనులను ఈజీగా చేసుకోవచ్చు. ముఖ్యంగా, ఓ కాలుతో ముందుకి స్ట్రెచ్ చేయడం, తొడ భూమికి సమాంతరంగా ఉండే వరకూ స్ట్రెచ్ చేయడం వంటివి ఉంటాయి.

# వెన్న ఎక్కువ రోజులు ఫ్రెష్‌గా ఉండాలంటే ఇలా చేయండి..

వెన్నని మనం చాలా వంటల్లో వాడతాం. టిఫిన్స్, కర్రీస్, టాపింగ్.. ఇలా వెన్నని రకరకాలుగా వాడతాం. ఇలాంటి వెన్న ఫ్రెష్‌గా ఉంటనే రుచిగా ఉంటుంది. అలా కాకుండా అది రుచిగా ఉండదు. అలా కాకుండా ఉండాలంటే మీరు దానిని సరిగ్గా స్టోర్ చేసుకోవాలి. అందుకోసం ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

ఫ్రిజ్‌లో పెట్టడం..

ఈ టిప్ మాకు తెలియదా అనుకోకండి. చాలా మంది దీనిని బయటే స్టోర్ చేస్తారు. అలా చేసినప్పుడు ఆక్సిడైజ్డ్ అవుతుంది. దీంతో రుచి, ఆకృతి, రంగు మారుతుంది. దీంతో వెన్న పాడవుతుంది.

నిజానికి ఇతర డెయిరీ ప్రొడక్ట్స్‌లా కాకుండా వెన్నలో ఎక్కువ కొవ్వు పదార్థం, తక్కువగా నీటి కంటెంట్ ఉంటుంది. దీంతో బ్యాక్టీరియా అంతగా పెరగదు.

బయట స్టోర్ చేయాలనుకుంటే..

ఫ్రిజ్‌లో పెడితే కాస్తా గట్టిగా మారుతుందనకుంటే మొత్తం వెన్నని ఫ్రిజ్‌లో పెట్టి మీకు అవసరమైనంత పరిమాణంలో మాత్రమే వెన్నని తీసుకుని బయట పెట్టండి. అది అయిపోయాక మళ్ళీ కొద్దిగా బయటికి తీయండి.

ఎండ తగలకుండా..

అదే విధంగా, వెన్నని ఎండ తగలకుండా చూసుకోండి. సాల్టెడ్ వెన్నని త్వరగా వాడుకోవడం కోసం రూమ్ టెంపరేచర్‌లో ఉంచితే ఎండ తగలకుండా చూసుకోండి. దీని వల్ల వెన్నలో బ్యాక్టీరియా పెరగదు. అదే విధంగా,వెన్న త్వరగా కరిగిపోతుంది. కాబట్టి దీనిని స్టౌకి కూడా దూరంగా ఉంచండి.

కంటెయినర్స్..

అదే విధంగా.. వెన్నని అల్యూమినియం ఫాయిల్‌తో చుడతారు. ఇలా చేయొద్దు. ఇలా చేస్తే త్వరగా ఆక్సీకరణ చెందుతుంది. దీనిని గాలి చొరబడని కంటెయినర్‌లో ఉంచండి. దీని వల్ల వెన్నని సరిగ్గా స్టోర్ చేసుకోవచ్చు.



బటర్ పేపర్..

చాలా వరకూ వెన్న కొనేటప్పుడు బటర్ పేపర్‌లో వస్తుంది. దీనిని అలానే ఉంచండి. దీని వల్ల వెన్న రుచి అలానే ఉంటుంది.

ఒకవేళ ఇంట్లోనే చేస్తే దానిని మీరు ఫ్రిజ్‌లో పెట్టి గట్టిగా మారాక బటర్ పేపర్‌లో చుట్టూ స్టోర్ చేయండి. ఇలా కూడా బటర్‌ని స్టోర్ చేయొచ్చు.

ఇది మరువొద్దు..

అదే విధంగా, వెన్నని ఎక్కువ రోజులు స్టోర్ చేయాలంటే మాత్రం కచ్చితంగా ఫ్రిజ్‌లోనే స్టోర్ చేయాలి. అప్పుడే సంవత్సరం వరకూ తాజాగా ఉంటుంది. ఈ విషయాన్ని అస్సలు మరువొద్దు.

మిక్సర్లో గ్రౌండింగ్ సామర్థ్యం బ్లేడ్ల మీదే ఆధారపడి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, నాణ్యత ఉన్న బ్లేడ్స్ సెలెక్ట్ చేసుకోండి. బ్లేడ్స్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేసినవి అయితే మంచిది. వాటి అంచులు పదునుగా ఉండాలి. అంతేకాకుండా, మిక్సర్ కింద.. రబ్బరైజ్ చేశారో లేదో టెస్ట్ చేసుకోండి, దాని కారణంగా అది జారిపోదు.

# పసుపుతో ఇలా చేస్తే నల్లని పెదాలు ఎర్రగా మారతాయి..



వారానికి ఒకటి, రెండు సార్లు ఫిజికల్ ఎక్స్‌ఫోలియేటర్ వాడడం.
రోజు బయటికి వెళ్ళే ముందు మీ పెదాలపై సన్‌స్క్రీన్ రాయడం.
పొగత్రాగే అలవాటు ఉంటే దానిని దూరం చేసుకోవాలి. దీని వల్ల పెదాలు నల్లగా మారతాయి.
అదే విధంగా, పెదాలను కొరకడం, నొక్కడం వంటివి చేయొద్దు. దీని వల్ల హైపర్ పిగ్మంటేషన్ వంటి సమస్య వస్తుంది.

**ఇంటి చిట్కాలు..**

అలానే పిగ్మంటెడ్ లిప్స్ సమస్యకి ఇంటి చిట్కాలు కూడా చెక్ పెడతాయి. అందుకోసం.. రాత్రి పడుకునే ముందు నిమ్మకాయని కట్ చేసి జ్యూస్‌ని పెదాలనపై నిదానంగా అప్లై చేయండి. మరుసటి రోజు ఉదయం, మీ పెదాలను చల్లని నీటితో కడగాలి. దీనిని రెగ్యులర్‌గా చేస్తే 30 రోజుల్లో సమస్య తగ్గుతుంది.

నిమ్మతో పాటు చక్కెర..



అదే విధంగా నిమ్మచెక్కని చక్కెరలో అది కొద్ది మీ పెదాలను స్క్రబ్ చేయండి. కాసేపటి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి.

నిమ్మలోని బ్లీచింగ్ ఏజెంట్ నలుపుదనాన్ని దూరం చేస్తుంది. దీని వల్ల పెదాలు చక్కగా కనిపిస్తాయి. అయితే చక్కెర గరుకుదనం పెదాలకి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. గట్టిగా రుద్దకూడదని గుర్తుపెట్టుకోండి.

గ్లిజరిన్‌తో..




అదే విధంగా.. ఒకటిన్నర టీ స్పూన్ తేనె, 1 టీ స్పూన్ తేనె, 1 టీ స్పూన్ గ్లిజరిన్ మూడింటిని బాగా కలిపి పెదాలపై రుద్ది.. మరుసటి రోజు మీ పెదాలను నీటితో క్లీన్ చేయండి.

పసుపు..

పసుపు కూడా నల్లని పెద్దాలను ఎర్రగా మారేలా చేస్తుంది. ఇందుకోసం..

2 స్పూన్ పాలు..పసుపు..

రెండింటిని కలిపి పేస్ట్‌లా చేయండి. దీంతో పెదాలపై రుద్దండి. ప్యాక్ ఆరిపోయాక చల్లని నీటితో కడిగి మాయిశ్చరైజర్ అప్లై చేయండి.

కొబ్బరి నూనె..

కొబ్బరినూనెని మాయిశ్చరైజర్‌లా వాడొచ్చు. దీనిని పగటిపూట, రాత్రుళ్ళు కూడా పెదాలపై రాయొచ్చు.

రోజ్ వాటర్..



ఆరు చుక్కల తేనెకు రెండు చుక్కల రోజ్ వాటర్ కలపండి. ఈ మిశ్రమాన్ని పెదాలకు రోజుకి మూడు నుంచి నాలుగా సార్లు అప్లై చేయండి. రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే బెస్ట్ రిజల్ట్ ఉంటుంది.

డాక్టర్‌ని సంప్రదించడం..

ఇవన్నీ చేశాక కూడా సమస్య పరిష్కారం కాకపోతే మీ ఫ్యామిలీ డాక్టర్‌ని కలవండి. మిమ్మల్ని పరీక్షించాక వారు మీకు తగిన ట్రీట్‌మెంట్‌ని సూచిస్తారు.

AP 4PG 11 - 2- 2026 WEDNESDAY qxp_Layout 1 11-02-2026 06:58 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాంతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com